

భ్రామరీకి ఊయల సేవ

శ్రీశైలంటెంపుల్: అష్టాదశ శక్తిపీఠంగా వెలసిన శ్రీశైల భ్రమరాంబాదేవికి శుక్రవారం శాస్త్రోక్తంగా ఊయలసేవ నిర్వహించారు. గ్రామ దేవత అంకాళమ్మకు విశేష పూజలు చేపట్టారు.



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ దక్షిణ మాఢవీధిలోని నిత్యకళావేదికపై శుక్రవారం అనంతపురానికి చెందిన నృత్యాలయ కూచిపూడి అకాడమీ వారి నృత్యప్రదర్శన అలరించింది.



ప్రతి భక్తుడికి ప్రశాంత దర్శనం

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే ప్రతి భక్తుడికి ప్రశాంతంగా శ్రీశైల మల్లన్న దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. 8లో▸

ఆయకట్టు ఆనందం

- ముందు చూపుతో గోరుకల్లులో నీటి నిల్వ
- పక్కా ప్రణాళిక ప్రకారం వినియోగం
- ఖరీఫ్‌లో ఎస్సార్బీసీ కింద లక్ష ఎకరాల్లో సాగు
- నీటి వృథాను అరికట్టిన అధికారులు, రైతులు



ఎస్సార్బీసీ ఆయకట్టు కింద సాగైన వరి పంట



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: వర్షాలు ఆశించినంత మేర కురవకున్నా ఎస్సార్బీసీ ఆయకట్టు రైతులకు ఎప్పటిలానే ఈ ఏడాది కూడా అనుకున్న లక్ష్యం మేరకు సాగునీటిని రాష్ట్ర ప్రభుత్వం అందించి అండగా నిలిచింది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చొరవతో అధికారులు అప్రమత్తం కావడం, అదే క్రమంలో నీటి వృథాను అరికట్టేందుకు రైతుల్లో అవగాహన కల్పించడంతో ఖరీఫ్ పంటలు క్షేమంగా ఇంటికి చేరాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వరుసగా నాలుగేళ్లు పుష్కలంగా వర్షాలు కురిసి, నదులకు వరదలు రావడంతో జలాశయాలు కళకళలాడి వ్యవసాయానికి సాగునీటి కష్టాలు అనే మాటనే వినపడలేదు. ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు లేకపోవడంతో శ్రీశైలానికి వరద జలాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఎస్సార్బీసీ ఆయకట్టులో ఖరీఫ్ సాగు లేనట్లేనని రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో కృష్ణానదికి అరకొరగా వచ్చిన వరద జలాలను ముందుగా గోరుకల్లుకు తరలించి ముందు చూపుతో నిల్వ చేశారు. రిజర్వాయర్‌లో ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల్లో అవగాహన కల్పించారు. కేవలం ఆరుతడి పంటలు సాగు చేసి నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ప్రణాళిక మేరకు గోరుకల్లు జలాశయం నుంచి ఎస్సార్బీసీకి నీటి విడుదల చేసినప్పటి నుంచే ప్రతి బ్లాక్ వద్ద ఎస్సార్బీసీ అధికారులు నీటిని కేటాయించారు. అంతేకాక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చొరవతో ఈ ఏడాది గోరుకల్లులో దాదాపుగా 11 టీఎంసీల వరకు నీటిని నిల్వ చేశారు. అదే సమయంలో మరో వైపు పైనుంచి వచ్చిన అరకొర నీటిని నేరుగా కాల్వలకు మళ్లించారు. అక్టోబర్ నెల వరకు బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోరుకల్లులోకి నీరు చేరింది. అంత వరకు నీటిని నేరుగా కాల్వకు మళ్లించారు.

వారబందీతో నీటి వృథాకు అడ్డుకట్ట

తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రిజర్వాయర్‌లో ఉన్న నీటి వినియోగంపై జిల్లా కలెక్టర్, జలవనరులశాఖ అధికారులు నిర్వహించిన సమావేశంలో వారబందీ ప్రకారం రైతులకు నీరందించేలా నిర్ణయించారు. ఈ మేరకు వారబందీతో రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగిందనే చెప్పవచ్చు. పంటలకు సాగునీరు పెట్టినప్పుడల్లా పొలాలు అధికంగా తడిసిపోయి, జోము తీసుకునేది. పొలాలు తడితో ఇబ్బందులు పడేవారు. అంతేకాక ఆశించిన మేర దిగుబడులు వచ్చేవి కావు. వారబందీతో పొలాలు ఆరి, మంచి దిగుబడులు వచ్చాయి. బానకచర్ల నుంచి నీటి సరఫరా నిలిచిపోయిన తర్వాత రైతులకు గోరుకల్లు జలాశయం నుంచి నీటిని అందించారు. అప్పటికే బానకచెర్ల ద్వారా నేరుగా ఎస్సార్బీసీ కాల్వకు 11.02 టీఎంసీలు నీటిని మళ్లించారు. కాగా పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీటిని సకాలంలో అందించారు. గత ఏడాది ఆగస్టు 15న గోరుకల్లు రిజర్వాయర్ ఓటీ ద్వారా నీటిని విడుదల చేశారు. ఇప్పటి వరకు ఖరీఫ్‌కు ఓటీ ద్వారా 5.26 టీఎంసీల నీటిని రైతులకు అందించారు. దీంతో ఖరీఫ్ పంటలు గట్టెక్కడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



బైపాస్ కాల్వ ద్వారా వస్తున్న నీరు

ఎస్సార్‌బీసీకి నీటి విడుదల వివరాలు (టీఎంసీలలో)		
సంవత్సరం	గోరుకల్లు నుంచి	బానకచెర్ల నుంచి
2018	4.22	8.26
2019	5.54	9.26
2020	6.62	9.17
2021	26.87	9.56
2022	3.90	17.73
2023	12.03	14.289
2024	5.09	11.02

టీడీపీ హయాంలో నీటి యుద్ధాలు

గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని విస్మరించడంతో రైతులకు అన్నీ కష్టాలే. విత్తనాలు, ఎరువుల కొరత, నీటి విడుదలలో రాజకీయాలు వెరసి గట్లపై నీటి యుద్ధాలు జరిగేవి. కొన్ని చోట్ల ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, రహదారులపై రైతుల నిరసనలు.. రిజర్వాయర్లలో నీరున్నా ప్రభుత్వానికి ముందు చూపు లేక సకాలంలో నీరందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయేవారు. పంట కాల్వల అభివృద్ధిని గాలికొదిలేయడంతో చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి.



గత ప్రభుత్వంలో కాల్వల వద్ద గ్రామాల మధ్య నీటి పంచాయితీ చేస్తున్న పోలీసులు



మద్దూరులో మిరపకు నీరు పెడుతున్న రైతు

వైఎస్సార్‌సీపీ పాలనలో జలకళ..

రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తోంది. వర్షాభావ పరిస్థితుల్లోనూ ముందు చూపుతో సాగునీటి సమస్యను అధిగమించి సాగుకు భరోసా కల్పించింది. రిజర్వాయర్‌లో ఉన్న నీటిని పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ఖరీఫ్ గట్టెక్కేలా చర్యలు చేపట్టి రైతు ప్రభుత్వమని చాటి చెప్పింది. ఇందుకు ఎస్సార్‌బీసీ ఆయకట్టు నిదర్శనం. ఈ ఏడాది ఎస్సార్‌బీసీ రైతులకు వారబందీ పద్ధతిలో నీటిని కేటాయించడంతో పంటలు చేతికందాయి.

ఎస్సార్‌బీసీలో బ్లాకల వారీగా సాగు వివరాలు	
బ్లాక్	పంటల సాగు (ఎకరాల్లో)
01	16,853
02	3,612
03	4,151
04	8,873
05	4,325
06	4,400
07	13,152
08	6,329
09	10,404
10	24,443
11	4424
11	3,885
మొత్తం	1,04,854

నీరిచ్చి పంటలను కాపాడారు



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వర్షాలు తక్కువగా కురవడంతో పంటల సాగుకు ఆందోళనకు గురయ్యాం. సాగు నీరు వస్తుందో లేదో అని ఆలోచిస్తున్న సమయంలో ఎస్సార్బీసీ ఆయకట్టు ద్వారా నీరు వదిలారు. అయినప్పటికీ పంట చివరి వరకు నీరు అందుతుందో లేదోనని భయం ఉండేది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముందస్తు ఆలోచనలతో అధికారులు గోరుకల్లు జలాశయంలో నీటిని నిల్వ చేశారు. వృథా కాకుండా నీరు అందించారు. వారబందీతో పంటలకు సంపూర్ణంగా నీరు అందించింది. మాకు బ్లాక్–7 కింద పంటలకు నీరు వస్తోంది.

– శ్రీనివాసరెడ్డి గగ్గటూరు

నీటిని వృథాను అరికట్టాం

ఎస్సార్బీసీ ఆయకట్టు కింద పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునీటి వృథా గురించి తెలియజేశాం. ఎక్కడా నీరు నీరు వృథా కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం. ఆయకట్టు పరిధిలోని పాణ్యం, గడివేముల, నంద్యాల, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల మండలాల పరిధిలో లక్ష ఎకరాలకు వారబందీ ప్రకారం నీరు అందించాం. ఈ పద్ధతి ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా చేశాం. పై నుంచి వచ్చిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేశాం. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జలవనరుల శాఖ ఉన్నతాధికారు లు సూచనల మేరకు రైతులకు చివరి ఆయకట్టు వ రకు 1నుంచి 11ఏ బ్లాక్‌ల వరకు నీరు అందించాం.

– మాధవరావు, ఈఈ (కడప డివిజన్)

న్యూస్‌రీల్

లంచం తీసుకున్న విద్యుత్ అధికారికి జైలు

కర్నూలు(లీగల్): విద్యుత్ సరఫరా అనుమతుల కోసం లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ అధికారికి జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ సీమ జిల్లాల ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సునీత శుక్రవారం తీర్పు చెప్పారు. కర్నూలులో వర్క్‌షాప్‌నకు విద్యుత్ సరఫరా కోసం అనుమతులు ఇవ్వాలని యజమాని డి.ఇలియాస్ బాషా దరఖాస్తు చేసుకున్నాయి. అయితే ఇందుకు కర్నూలులోని బళ్లారి రోడ్డు విభాగంలో పనిచేసే లైన్ ఇన్‌స్పెక్టర్ పుండుకూర ప్రభాకర్ రూ.6 వేలు లంచం తీసుకుంటూ 2017ఆగస్టు 16న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో లంచం తీసుకున్నందుకు రెండు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, రూ.20 వేలు జరిమానా, మరో సెక్షన్ కింద మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంభగవాన్ రెడ్డి వాదించారు.

డీఈఓగా శామ్యూల్ బాధ్యతల స్వీకరణ



జిల్లా కలెక్టర్ డా.జి సృజనకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఈఓ కె.శామ్యూల్

కర్నూలు సిటీ: జిల్లా విద్యాశాఖ అధికారిగా కె.శామ్యూల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ డా.జి సృజనను కలిశారు. అనంతరం డీఈఓ కార్యాలయానికి చేరుకొని ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. డీఈఓ కార్యాలయం ఏడీ శ్రీనివాస రావు, సూపరింటెండెంట్లు రాజశేఖర్, రవికుమార్, సమగ్ర శిక్ష అదనపు కో ఆర్డినేటర్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, సూపరింటెండెంట్ కోటేశ్వరరావు తదితరులు పూలబొకేలు ఇచ్చి డీఈఓకు అభినందనలు తెలిపారు. అనంతరం నూతన డీఈఓ ఆఫీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డీఎస్సీ–2024 ద్వారా జిల్లాలో ఎన్ని పోస్టులకు ప్రతిపాదనలు చేశారో ఆరా తీశారు. జిల్లాలో ఉన్న సమస్యలు, వివిధ అంశాలపై చర్చించారు.

పూర్తి కావొచ్చిన కేబీ రోడ్డు పనులు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న డీఈఈ విజయ భారతి, ఏఈ ఫణిరామ్

కర్నూలు(అర్బన్): కర్నూలు – బళ్లారి (కేబీ) రోడ్డులో 4/0 నుంచి 8/4 కి.మీ వరకు చేపట్టిన పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. తుంగభద్ర పుష్కరాల నిధులు రూ.13 కోట్లతో ఈ పనులను చేపడుతున్నారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా నుంచి కల్లూరు మండలం పెద్దపాడు వరకు ట్రాఫిక్ పెరిగిపోవడంతో ప్రధాన రహదారి డివైడర్ నుంచి 16.50 మీటర్ల మేర రోడ్డును వెడల్పు చేస్తున్నారు. ఈ రోడ్డు వెంట ఉన్న కల్వర్టులను కూడా వెడల్పు చేస్తున్నారు. ఇప్పటికే ఉల్చాల క్రాస్ రోడ్డు నుంచి పెద్దపాడు గ్రామం వరకు ఓ వైపు బీటీ కూడా పూర్తయ్యింది. మరో వైపు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ డీఈఈ విజయభారతి మాట్లాడుతూ.. పూర్తి నాణ్యతతో చేపడుతున్న ఈ పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామన్నారు.

డోన్‌లో ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల

- జీఓ నంబర్ 7 జారీ

నంద్యాల(సెంట్రల్): డోన్‌లో ఉద్యాన ఆహార శుద్ధి పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రధాన కమిషనర్ (ఆర్‌బీకేలు), ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది శుక్రవారం జీఓ నంబర్ 7 ను జారీ చేశారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలగా ఇది ఏర్పాటు కానుంది. డోన్ ప్రాంతంలో ఉద్యాన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిశీలించి వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ (వెంకటరామన్న గూడెం–పశ్చిమ గోదావరి) ఓ నివేదిక ప్రభుత్వానికి అందజేశారు. నివేదికను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది.

సంపూర్ణ ఆరోగ్యానికి ‘ఆల్బెండజోల్’



విద్యార్థినితో మాత్ర మింగిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన

కర్నూలు(హాస్పిటల్): విద్యార్థులందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి 19 ఏళ్లలోపు పిల్లలకు, విద్యార్థులకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తోందన్నారు. నులిపురుగులు ఉంటే చదువులో ఏకాగ్రత లోపించడంతో పాటు రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్లీ మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈ నెల 16వ తేదీన అందజేస్తారన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రామగిడ్డయ్య, ఐసీడీఎస్ పీడీ వెంకటలక్ష్మి, డీఈఓ శామ్యూల్, ఆర్‌బీఎస్‌కే కో ఆర్డినేటర్ హేమలత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్, డీఐసీ మేనేజర్ ఇర్ఫాన్ బాషా, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

15లోపు పేదల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి

- అధికారులను ఆదేశించిన జేసీ నారపురెడ్డి మౌర్య



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న జేసీ

కర్నూలు(సెంట్రల్): పేదల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను జేసీ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్‌డీఓలు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 95 వేల మంది లబ్ధిదారులు అర్హులుగా ఉన్నారని, వీరిలో ప్లాట్ నంబర్‌లేని లబ్ధిదారులు 16,554 ఉన్నారన్నారు. మ్యాప్ చేయలే 16,400 మంది లబ్ధిదారులను తీసివేస్తే మిగిలిన వారికి మ్యాపింగ్ అయిపోయి రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియప్రారంభమైందన్నారు. కర్నూలు డివిజన్‌లో 342, ఆదోని డివిజన్‌లో 347 సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పురోగతిలో ఉందన్నారు. ఇప్పటి వరకు 19 వేల ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పూరయ్యిందని, ఇంకా 55 వేల పట్టాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లోని ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఫిబ్రవరి 15లోపు పూర్తి చేయాలన్నారు.

తహసీల్దార్లు తనిఖీలు చేయాలి

బియ్యం పంపిణీ ప్రక్రియను తహసీల్దార్లు కచ్చితంగా తనిఖీ చేయాలన్నారు. పేదలకు బియ్యం పంపిణీ చేసే సమయంలో వలంటీర్లు తప్పనిసరిగా పాల్గొని సమన్వయం చేయాలన్నారు. కందిపప్పు కొనుగోలు ప్రక్రియను పురోగతిలోకి తీసుకురావాలని డీసీఎంఎస్, వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై శాఖలకు ఆదేశాలుజారీ చేశారు. అబాది సర్వేకు సంబంధించి కర్నూలు రూరల్ మండలంలోని గార్గేయపురం, బి.తాండ్రపాడు గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్లను రెండు నెలల్లో పూర్తి చేయకపోవడానికి గల కారణాలు చెప్పాలని ఆ మండల ఈఓపీఆర్‌ను ప్రశ్నించారు. రీసర్వే కుసంబంధించి స్టోన్ ప్లాంటేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల హౌసింగ్ స్కీంకు సంబంధించి 368 అప్లికేషన్లలో 345 పరిశీలించి పంపారని, మిగిలిన అప్లికేషన్లను కూడా త్వరగా పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని సబ్‌కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్‌డీఓలు శేషిరెడ్డి, రామలక్ష్మి పాల్గొన్నారు.

నేడు మినీ పౌల్ట్రీ యూనిట్లు ప్రారంభం

- సెర్ప్ సీఈఓ ఇంతియాజ్ చేతుల మీదుగా నాటు కోళ్ల పెంపకానికి శ్రీకారం
- కృష్ణగిరి, వెల్దుర్తి, కల్లూరు మండలాల్లో 20 యూనిట్ల ఏర్పాటు
- ఏడింటిని ప్రారంభించనున్న సీఈఓ



కృష్ణగిరి మండలం కోయిలకొండలో ఏర్పాటు చేసిన మినీ పౌల్ట్రీ షెడ్

కర్నూలు(అగ్రికల్చర్): గ్రామీణ ప్రాంతాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధులను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సరికొత్త చర్యలు తీసుకుంది. నాటుకోళ్ల పెంపకంపై ఆసక్తి ఉన్న మహిళలకు మినీ పౌల్ట్రీ షెడ్‌లు మంజూరు చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు కృష్ణగిరి, వెల్దుర్తి, కల్లూరు మండలాల్లో 20 మినీ పౌల్ట్రీ షెడ్‌లు ఏర్పాటయ్యాయి. వీటిని శనివారం సెర్ప్ ముఖ్యకార్య నిర్వహణాధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ప్రారంభించనున్నారు. మొదట కృష్ణగిరి మండలంలోని కోయిలకొండ గ్రామంలో 4, వెల్దుర్తిలో 3 మినీ పౌల్ట్రీ షెడ్‌లను సెర్ప్ సీఈఓ ప్రారంభించనున్నారు. కొద్ది నెలల క్రితం డీఆర్‌డీఏ–వైకేపీ యంత్రాంగం నార్పలకు వెళ్లి మినీ పౌల్ట్రీ షెడ్‌ల ఏర్పాటు, నాటు కోళ్ల పెంపకం తదితర వాటిని అధ్యయనం చేశారు. మినీ పౌల్ట్రీషెడ్‌లు ఏర్పాటు చేసుకొని నాటుకోళ్ల పెంపకంలో రాణించేందుకు వందలాది మహిళలు ఆసక్తి చూపడంతో ఈ దిశగా చర్యలు తీసుకోవడం విశేషం. నాటు కోళ్ల పెంపకాన్ని హిఫర్(హెచ్ఐఎఫ్ఈఆర్) ఇంటర్నేషనల్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు. సెంటు స్థలంలో రూ.40వేలు–రూ.50 వేల విలువైన షెడ్ నిర్మాణంతో పాటు కోడిపిల్లలు కూడా సరఫరా చేస్తారు. రూ.40 వేలు కూడా వివిధ రూపాల్లో సర్దుబాటు చేస్తారు. కోళ్లను ఉంచేందుకు సెంటు స్థలంలో షెడ్ ఏర్పాటుతో పాటు చుట్టు కాంపౌండు తరహాలో పిల్లులు, కుక్కల బెడద లేకుండా కంచె నిర్మిస్తారు. కోళ్ల షెడ్, కంచెదాటి బయటికి వచ్చే వీలుండదు. షెడ్ నిర్మాణం పూర్తయిన తర్వాత తమిళనాడులోని అసిల్ జాతికి చెందిన ఒక్క రోజు వయస్సు ఉన్న 200 నాటుకోళ్ల పిల్లలను సరఫరా చేస్తామని డీఆర్‌డీఏ–వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ సలీమ్ బాషా తెలిపారు.

రూ.86.89 కోట్లతో జేజేఎం పనులు

- 442 గ్రామాలు, 177 జగనన్న కాలనీలకు ఇంటింటికీ కుళాయి
- వివరాలు వెల్లడించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బీ నాగేశ్వరరావు



జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బీ నాగేశ్వరరావు

కర్నూలు(అర్బన్): గ్రామ జల సంఘాల ఆధ్వర్యంలో రూ.86.89 కోట్లతో జలజీవన్ మిషన్ (జేజేఎం) పనులను చేపట్టనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులకు సంబంధించి శుక్రవారం విజయవాడ నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ, సీఈతో కలిసి సెర్ప్ అధికారులు జూమ్ కాన్ఫరెన్స్‌లో దిశా నిర్దేశం చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కార్యాలయం నుంచి ఎస్ఈ నాగేశ్వరరావు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని 442 గ్రామాల్లో రూ.68.27 కోట్లు, 177 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.18.62 కోట్లు వెచ్చించి అంతర్గత పైప్ లైన్లు, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు కార్యాచరణను రూపొందించామన్నారు. ఈ పనులను ప్రారంభించేందుకు ముందుగానే ఆయా గ్రామాల్లోని జల సంఘాల సభ్యులకు శిక్షణ ఇస్తామన్నారు. జాతీయ బ్యాంకుల్లో అకౌంట్ ఓపెన్ చేయడం, చెక్ బుక్ నిర్వహణ, వర్క్ ఆర్డర్ తీసుకోవడం తదితర అంశాలపై స్థానిక ఏపీఎం, డీపీఎం, తమ శాఖకు చెందిన ఇంజినీర్లు, సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ అవగాహన కల్పిస్తారన్నారు. పనుల్లో జల సంఘాల్లోని సభ్యులందరిని భాగస్వాములను చేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న పనుల పూర్తి బాధ్యత ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై ఉంటుందన్నారు. నెలాఖరు నాటికి అన్ని ప్రాంతాల్లో పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రేపటి నుంచి జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు

కర్నూలు సిటీ: ఇంటర్మీడియట్ జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఆదివారం మొదలు కానున్నాయని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయ అధికారి గురవయ్య శెట్టి తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో డీఈసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు స్పెల్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి స్పెల్‌లో 77 కేంద్రాల్లో ఈ నెల 15వ తేదీ వరకు, రెండో స్పెల్‌లో 38 కేంద్రాల్లో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీసీ విద్యార్థులు 9,750 మంది, బైపీసీ విద్యార్థులు 4,784 మంది హాజరుకానున్నారని, సందేహాలుంటే ఆర్ఐఓ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం 08518222047 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

- శివదీక్ష భక్తులకు ప్రత్యేక వసతులు
- గతేడాది కంటే 20 శాతం అదనపు ఏర్పాట్లు
- తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్, క్యూలైన్లపై దృష్టి
- శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలో కలెక్టర్ శ్రీనివాసులు

ప్రతి భక్తుడికి ప్రశాంత దర్శనం


శివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి

శ్రీశైలంటెంపుల్: శివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతి భక్తుడికి ప్రశాంతంగా శ్రీశైల మల్లన్న దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ కే శ్రీనివాసులు తెలిపారు. శ్రీశైలంలో మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం దేవస్థాన పరిపాలన భవనం వద్ద ఉన్న సీసీ కంట్రోల్ రూంలో సమీక్ష నిర్వహించారు. దేవస్థానం అధికారులతో పాటు నంద్యాల, కర్నూలు, ప్రకాశం, తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా అన్ని విభాగాల అధికారులు సమీక్షకు హాజరయ్యారు. ముందుగా దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు గత సంవత్సరం జరిగిన బ్రహ్మోత్సవ విశేషాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత సంవత్సరం 6 లక్షల మంది 11 రోజుల్లో, శివరాత్రి పర్వదినాన 95 వేల మంది భక్తులు వచ్చారని, 11రోజుల్లో 29 వేల వాహనాల్లో భక్తులు తరలివచ్చారని ఈఓ వివరించారు. అలాగే 17 కంపార్ట్‌మెంట్లలో, క్యూలైన్లలో సుమారు 10 వేల మంది భక్తులు వేచిఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని, 35 లక్షల లడ్డూప్రసాదాలను సిద్ధం చేస్తున్నామని ఈఓ తెలిపారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక ప్రాంతాల వారీగా ఆర్టీసీ బస్టాండ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆయా శాఖలు చేపట్టే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్, నిరంతరం విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం తదితర అంశాలపై దృష్టిసారించాలని, అప్పగించిన విధులను ప్రత్యేక శ్రద్ధతో నిర్వర్తించాలని ఆదేశించారు.

- రద్దీ ప్రాంతాలలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, వైద్యనిపుణులు, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణను ఆదేశించారు. బ్రాహ్మణకొట్కూర్ నుంచి శ్రీశైలం వరకు 31 ప్రదేశాలలో తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.
- శ్రీశైలం, లింగాలగట్టు వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శివదీక్షా భక్తులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గత సంవత్సరం చేపట్టిన ఏర్పాట్ల కంటే అదనంగా 20శాతం ఏర్పాట్లు చేయాలన్నారు.
- భక్తుల రవాణా నిమిత్తం ఆంధ్ర ప్రాంతం నుంచి 500 బస్సులు, తెలంగాణ నుంచి 450 బస్సులు, కర్ణాటక నుంచి 170 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.
- ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు రోడ్డుకు మరమ్మతులు, రేడియం స్టిక్కర్లు, రోడ్డుకు ఇరువైపులా మట్టితో చదును చేసే పనులు వెంటనే ప్రారంభించాలని ఆర్అండ్‌బీ ఈఈని ఆదేశించారు.
- మొబైల్ సిగ్నల్స్ ఇబ్బందులు కలుగకుండా పని చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఏపీ ఫైబర్‌గ్రిడ్‌తో సమన్వయం చేసుకుని సిగ్నల్స్ పెంచేలా కృషి చేయాలన్నారు.
- సమీక్షా సమావేశంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, డీఆర్వో పద్మజ, దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, సభ్యులు మేరాజోత్‌హనుమంత్ నాయక్, మఠం విరూపాక్షయ్యస్వామి, తన్నీరు ధర్మరాజు, ఆర్డీవో దాసు, దేవస్థానం అన్ని యూనిట్ విభాగాల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తాం. గతంలో కంటే అదనంగా సిబ్బందిని కేటాయిస్తాం. పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. వాహనాలు ఘాట్‌రోడ్డులో నిలిచిపోయిన వెంటను రికవరీ వాహనాలతో ట్రాఫిక్ క్లియర్ చేస్తాం. కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతాం. భారీ వాహనాలను మళ్లిస్తాం. క్యూలైన్లలో భక్తుల తొక్కిసలాట లేకుండా అవసరమైన చర్యలు చేపడతాం.

– కె.రఘువీర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ

5వ తేదీ వరకు శివస్వాములకు స్పర్శ దర్శనం

భక్తులు సులభతరంగా దర్శనం చేసుకునేలా నాలుగు రకాల క్యూలైన్లను ఏర్పాటు చేశాం. బ్రహ్మోత్సవ 11రోజుల్లో 10 లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నాం. శివదీక్షా విరమణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్ ద్వారా మార్చి 5వ తేదీ వరకు స్పర్శదర్శనం కల్పిస్తాం. మార్చి 5న రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన పాగాలంకరణ, లింగోద్భవకాల మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, కల్యాణోత్సవం నిర్వహిస్తాం.

– డి.పెద్దిరాజు, శ్రీశైల దేవస్థానం ఈఓ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్‌నగర్ బ్రాంచి
చిరునామా: హెచ్.నెం.45/24, శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ ఎదురు, అశోక్‌నగర్, కర్నూలు-518005. ☎ 08518-289567

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహహామీదారులు / తనఖాదారులు / హామీదారులుకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు / సహహామీదారులు / తనఖాదారులు / హామీదారులు (దిగువ పట్టికలో పేర్కొనబడినవి) నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయిమొత్తము (దిగువ పట్టికలో పేర్కొనబడినవి) రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ప్రక్రియలో 28 ఫిబ్రవరి 2024, మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు విక్రయించబడును. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు జమచేయవలసిన బయానా యొక్క వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఖాతా యొక్క పేరు, ఋణగ్రహీత/లు, హామీదారు/లు, మొ॥: మెస్సర్స్ దండా కాటన్ ట్రేడర్స్,
రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం.6-6-37, సాయిలోక్ కాంప్లెక్స్, 6/1, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
పార్ట్‌నర్-I: శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, పార్ట్‌నర్-II: శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.
మెస్సర్స్ శ్రీ విజయ సాయి కాటన్ ఏజెన్సీ, డి.నెం.76/97/439/3/D/3, గౌతమి సీడ్స్ కార్పొరేషన్ దగ్గర, బళ్ళారి రోడ్డు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్. యజమాని: లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.
మెస్సర్స్ సుమంగళ్ ఆగ్రి బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్స్, యన్.ఆర్.పేట, కర్నూలు.
డైరెక్టర్-I: శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, డైరెక్టర్-II: శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య
సహహామీదారులు/తనఖాదారులు/హామీదారులు: (పేర్కొన్న సంస్థల ద్వారా పొందబడిన అన్ని పరిమితుల కోసం)
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
శ్రీమతి లేటు దండా విజయలక్ష్మి, భర్త: శ్రీ సుబ్బారావు తరఫున చట్టబద్ధవారసులు:
i. శ్రీ దండా సుబ్బారావు, తండ్రి: శ్రీ రాఘవయ్య, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
ii. శ్రీ దండా శివతేజ, తండ్రి: శ్రీ సుబ్బారావు, R/o.ఫ్లాట్ నెం.302, నిత్యశ్రీ అపార్ట్‌మెంట్, యన్.ఆర్.పేట, కర్నూలు.
iii. శ్రీమతి దండా శ్రావణి, తండ్రి: శ్రీ సుబ్బారావు మరియు తల్లి: లేటు దండా విజయలక్ష్మి R/o.హైదరాబాద్.

ఆస్తి నెం-1: ఏ.పి., ప్రకాశం జిల్లా, మార్టూరు గ్రామము, లక్ష్మీనరసింహా గ్రానైట్స్ ప్రక్కన, జగద్గురు స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్ దగ్గర, డి.నెం.317/1, N మరియు 318/ B.2 .K నందు యం॥ 0.80 సెం॥ మరియు యం॥ 0.45 సెం॥ (మొత్తం యం॥ 1.25 సెం॥) విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు. ఏ.పి., ప్రకాశం జిల్లా, మార్టూరు గ్రామము & మండలం, లక్ష్మీనరసింహా గ్రానైట్స్ ప్రక్కన, జగద్గురు స్పిన్నింగ్ మిల్ క్వార్టర్స్ దగ్గర, డి.నెం.317/1, M, 318/B.2.H, 317/1N, 318/B2K, 318/B2E, 318/B2J మరియు 318/B2D నందు యం॥ 0.62 సెం॥, యం॥ 0.52 సెం॥, యం॥ 0.84 సెం॥, యం॥ 0.50 సెం॥, యం॥ 0.94 సెం॥, యం॥ 0.52 సెం॥ మరియు యం॥ 1.03 సెం॥ (మొత్తం యం॥ 4.97 సెం॥) విస్తీర్ణమునకు సంబంధించిన యావత్తు.
డాక్యుమెంట్ నెం.799/2006, యస్.నెం.317/1N & 318/B2K. దీనికి హద్దులు: తూర్పు: సర్కారు కెనాల్; పడమర: డి.సుబ్బారావు స్థలము; ఉత్తరం: డి.సుబ్బారావు స్థలము; దక్షిణం: గోరంట్ల వెంకట సుబ్బయ్య స్థలము.
డాక్యుమెంట్ నెం.20/2005, యస్.నెం.318/B2D. దీనికి హద్దులు: తూర్పు: తిరుమలశెట్టి పద్మావతి భూమి; పడమర: సర్కారు డొంక (దర్శి రోడ్డు); ఉత్తరం: ఉపాధ్యాయల రామకుమారి యొక్క భూమి; దక్షిణం: సొంత భూమి.
డాక్యుమెంట్ నెం.1297/2005, యస్.నెం.317/1N & 318/B2K. దీనికి హద్దులు: తూర్పు: కాలవ కట్ట; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: గోరంట్ల వెంకటేశ్వర్లు భూమి.
డాక్యుమెంట్ నెం.436/2004, యస్.నెం.318/B2E & 318/B2J. దీనికి హద్దులు: తూర్పు: గోరంట్ల పేరయ్య భూమి; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: పుట్టా నాగేంద్రమ్మ భూమి.
డాక్యుమెంట్ నెం.441/2004, యస్.నెం.318/1M & 318/B2H. దీనికి హద్దులు: తూర్పు: గోరంట్ల వెంకట సుబ్బయ్య మొ॥ భూమి; పడమర: సొంత భూమి; ఉత్తరం: తిరుమలశెట్టి ప్రసాద్ లైన్; దక్షిణం: పుట్టా నాగేంద్రమ్మ భూమి.
రిజర్వుధర : రూ.2,77,60,000/- (అక్షరాల రెండు కోట్ల డెబ్బైఏడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.27,76,000/-, బిడ్ పెంపుదల : రూ.3,00,000/-, IFSC CODE: UBIN0802930, A/C NO: 029311010000014

బకాయిమొత్తం: దీ.31.12.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,84,31,140.90 (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల నూట నలభై రూపాయలు మరియు తొంభై పైసలు మాత్రమే) మరియు వడ్డీ.

అక్నాలెడ్జ్‌మెంట్ తేదీ / పేపర్ పబ్లికేషన్ నుండి విముక్తి హక్కు 15 రోజుల వరకు ఉంటుంది, ఏది ముందైతే అది.

బయానా సమర్పించడానికి చివరి తేది: 27.02.2024 సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం: 28.02.2024 మ॥ 3.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు వేలం చివరి 10 నిమిషాలలోపు వేలం వేసిన ప్రతిసారీ వేలం ముగింపు సమయం 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా www.unionbankofindia.co.in నందు సంప్రదించండి మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: www.mstcecommerce.com
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.)

తేది : 09.02.2024
ప్రదేశం : కర్నూలు

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

- గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లను హెచ్చరించిన జేసీ మౌర్య

కర్నూలు(సెంట్రల్): ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల రవాణా కోసం అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. గ్యాస్ గోదాము నుంచి 5, అంతకంటే ఎక్కువ 15 కిలోమీటర్ల వరకు దూరం ఉంటే రూ.20, 15 కిలోమీటర్ల నుంచి 30 కిలోమీటర్లలోపు ఉంటే రూ.30 అదనపు చార్జీలను బిల్లులోనే చూపాల్సి ఉంటుందన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా డెలివరీ బాయ్స్ సిలిండర్ల రవాణా పేరుతో రూ.50 వరకు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు అదనపు వసూళ్లకు పులిస్టాప్ పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఏజెన్సీని రద్దుచేస్తామని హెచ్చరించారు. కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం కూడా అదనపు వసూళ్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఎవరైనా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్ఓ కేవీఎస్ఎం ప్రసాదు, ఏఎస్ఓ రామాంజనేయరెడ్డి, గూడూరు సీఎస్‌డీటీ నవీన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

హాలహర్వి: మండలంలోని శ్రీధర్ హాల్ గ్రామంలో చట్ట విరుద్ధంగా గంజాయి సాగు చేస్తున్న మీసాలరామదాసు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి శనివారం విలేకరులకు తెలిపారు. గ్రామంలో సర్వేనంబర్ 71లో అక్రమంగా గంజాయిని సాగుచేస్తున్నట్లు తమకు పక్కా సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. మొత్తం 57 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

వెట్టి చాకిరీ చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు

కర్నూలు (లీగల్): వెట్టి చాకిరీ చేయించుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు అన్నారు. బాండెడ్ లేబర్ అబాల్షన్ యాక్ట్ ప్రకారం మూడు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, రూ.50 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కర్నూలులోని జిల్లా కోర్టులో లోక్ అదాలత్ న్యాయ సేవా సదన్‌లో సార్డ్స్ ఎన్‌జీఓ సహాయ సహకారంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాండెడ్ లేబర్ అబాల్షన్ యాక్ట్, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23, భారతీయ శిక్ష స్మృతి సెక్షన్‌లో 370, 370ఎ, 374 గురించి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.మనోహర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ ప్రజాప్రయోజన సేవల అధ్యక్షుడు వెంకట హరినాథ్, దిశ డీఎస్పీ ఐ.సుధాకర్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ పి.భవాని, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివరావు, న్యాయ విద్యార్థులు, పారా లీగల్ వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అప్పు చెల్లించలేదని కత్తితో దాడి


వీరనారాయణ (ఫైల్)


దాడిలో తీవ్రంగా గాయపడ్డ వీరనారాయణ

ఎమ్మిగనూరురూరల్: తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని కక్షతో విచక్షణారహితంగా ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తి దాడి చేసిన ఘటన శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం పట్టణం బీసీ కాలనీకి చెందిన వీరనారాయణకు సి.బెళగల్ మండలం తూర్పు కంపాడు గ్రామానికి చెందిన ఈరన్నకు బెంగళూరులో పని చేస్తుండగా పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలసి అనంతపురంలో అల్యూమినియం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి నడుపుతున్నారు. బొలెరో వాహనం కొనుగోలు చేసేందుకు ఈరన్న దగ్గర వీరనారాయణ రూ. 4 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడంతో నాలుగు ఖాళీ చెక్కులు ఇచ్చాడు. అవి బౌన్స్ కావటం, వీరనారాయణ స్పందించకపోవడంతో ఈరన్న ఎమ్మిగనూరు కోర్టులో కేసు వేశాడు. ఇందుకు ప్రతిగా వీరనారాయణ బెంగళూరుతో తన వాహనం ఈరన్న చోరీ చేశారని తప్పుడు కేసు పెట్టాడు. దీంతో వీరనారాయణపై ఈరన్న కక్ష పెంచుకున్నాడు. శుక్రవారం చెక్ బౌన్స్ కేసు వాయిదాకు వస్తున్నాడని తెలుసుకుని కొబ్బరిబోండాలు నరికే కత్తిని తీసుకొని కోర్టు బయట కాపు కాశాడు. కోర్టులో వాయిదాకు హాజరై బయటకు వస్తున్న వీరనారాయణపై కత్తితో దాడి చేసి తల, చేతులు, శరీర భాగాలపై విచక్షణ రహితంగా నరికాడు. చుట్టుపక్కల వారు కేకలు వేయటంతో కత్తిని అక్కడే వదిలి పరార్ అయ్యాడు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు తీవ్రంగా గాయపడ్డ వీరనారాయణను చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఇన్‌చార్జ్ రూరల్ సీఐ మోహన్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఐదు కొత్త బ్రాంచీలు

- ప్యాపిలి, డోన్, బనగానపల్లె, కొలిమిగుండ్ల, గోస్పాడు మండలాల్లో ఏర్పాటు
- 28కి చేరనున్న బ్రాంచీలు

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కొత్తగా 5 బ్రాంచీ(శాఖలు)ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. కొత్త శాఖలు నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలోనే ఏర్పాటవుతుండటం విశేషం. ప్యాపిలి మండలంలో నేరెడుచెర్ల, డోన్ మండలంలో ఎద్దుపెంట, బనగానపల్లె మండలంలో నందవరం, మండల కేంద్రమైన కొలిమిగుండ్ల, గోస్పాడు మండలంలోని యాళ్లూరు గ్రామాల్లో కొత్త బ్రాంచీలు ఏర్పాటు కానున్నాయి. నూతన శాఖల ఏర్పాటుకు సంబంధించి రిజర్వు బ్యాంకు అనుమతులు కూడా జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు 23 శాఖలు ఉన్నాయి. కొత్త బ్రాంచీల ఏర్పాటుతో బ్రాంచీల సంఖ్య 28కి చేరనుంది. కాగా కర్నూలు జిల్లాలో మంత్రాలయం, నంద్యాల జిల్లాలో గడివేముల, సంజామల, బేతంచెర్ల మండలం సీతారాంపురం గ్రామాల్లో కూడా కొత్త బ్రాంచీల ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి. వీటికి ఆర్‌బీఐ నుంచి అనుమతులు రావాల్సి ఉంది.

క్లుప్తంగా

15న కర్నూలుకు సీఎం వైఎస్ జగన్

- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడి వివాహానికి హాజరు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తదితరులు

కర్నూలు(సెంట్రల్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 15న కర్నూలుకు రానున్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడు పవన్ కల్యాణ్‌రెడ్డి వివాహంలో ఆయన పాల్గొంటారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా సమీపంలో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్‌లో వివాహం జరుగనుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఆయన కుమారుడు వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి సీఎం రాక ఏర్పాట్లపై సమీక్షించారు. వీరి వెంట కర్నూలు మునిసిపల్ శాఖ కమిషనర్ భార్గవ్‌తేజ, ఆర్‌డీఓ ఎం.శేషిరెడ్డి తదితరులు ఉన్నారు.

పంచలింగాల చెక్‌పోస్టులో విస్తృతంగా తనిఖీలు

- 167 మద్యం బాటిళ్లు, మూడు ద్విచక్ర వాహనాలు సీజ్

కర్నూలు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు పంచలింగాల చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎస్ఐలు పృథ్వీరాజ్, రెహానా బేగం, మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఉలిందకొండ గ్రామానికి చెందిన తెలుగు రమేష్, బెస్త మోహన్‌ల వద్ద 19, సురేష్ వద్ద 48, కర్నూలు బీక్యాంప్‌కు చెందిన రాజేష్ వద్ద 48, కర్నూలు ఆర్‌కేటీ వీధికి చెందిన వెంకటేష్ వద్ద 22, పర్ల గ్రామానికి చెందిన రామన్ వద్ద 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మూడు మోటర్ సైకిళ్లను సీజ్ చేశారు. వీటిని కర్నూలులోని సెబ్ స్టేషన్‌కు తరలించారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు సెబ్ స్టేషన్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. తనిఖీల్లో సిబ్బంది నరసింహులు, సుధీర్, శేషిరెడ్డి, సుదర్శన్ రాజు, మధుసూదన్, వరలక్ష్మి, సంధ్య పాల్గొన్నారు.

రెండు టిప్పర్లు సీజ్

కర్నూలు (న్యూటౌన్): నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి రూ.40వేలు జరిమానా విధించినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పాణ్యం మండలం తమ్మరాజుపల్లె నుంచి అదే గ్రామానికి చెందిన బాలరాజు, నంద్యాలకు చెందిన సుధాకర్‌రెడ్డి అక్రమంగా ఎర్రమట్టిని రెండు టిప్పర్లలో తరలిస్తుండడంతో ఆకస్మికంగా తనిఖీలు చేశామన్నారు. రెండు టిప్పర్లను సీజ్ చేసి ఒక్కో దానికి రూ.20వేల చొప్పున రూ.40వేలు జరిమానా విధించామన్నారు. తనిఖీల్లో జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ బైరాగినాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి, సిబ్బంది పాల్గొన్నట్లు చెప్పారు.

దేవదాయ శాఖ ఈఓలకు పదోన్నతి

- కర్నూలు సహాయ కమిషనర్‌గా సుధాకర్‌రెడ్డి


సుధాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రసన్నలక్ష్మి, కామేశ్వరమ్మ

కర్నూలు కల్చరల్: దేవదాయ శాఖలో పలువురు గ్రేడ్ -1 ఈఓలు, సూపరింటెండెంట్లకు సహాయ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నలుగురు అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు గురువారం రాత్రి దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల జిల్లా దేవదాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ బి. సుధాకర్‌రెడ్డికి పదోన్నతి కల్పించి కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. కర్నూలు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం సూపరింటెండెంట్, నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం మద్దిలేటి స్వామి దేవస్థానం ఈఓగా విధులు నిర్వహిస్తున్న పాండురంగారెడ్డికి అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారిగా నియమించారు. కల్లూరు ఈశ్వర వీరభద్ర, భీమేశ్వర స్వామి దేవాలయాల ఈఓగా ఉన్న ప్రసన్నలక్ష్మికి పదోన్నతి కల్పించి చిత్తూరు జిల్లా సహాయ కమిషనర్‌గా, కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామం చెన్నకేశవ స్వామి ఆలయం ఈఓగా ఉన్న జి.కామేశ్వరమ్మకు అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి నంద్యాల జిల్లా, నందవరం మండలం నందవరం చౌడేశ్వరీ దేవత దేవస్థానం ఈఓగా నియమించారు. వీరందూ వారికి కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు.

పదేళ్ల బాలునికి డెన్స్ డిపాజిట్ డిసీజ్

లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన జబ్బు

- రాష్ట్రంలో ఇదే మొదటి కేసు
- కర్నూలులో విజయవంతంగా చికిత్స

కర్నూలు(హాస్పిటల్): ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన చరణ్(10)కు కాళ్లు, ముఖం వాపు, అధిక రక్తపోటుతో పాటు మూత్రంలో రక్తం వచ్చి ఇబ్బంది పడ్డాడు. ముందుగా ఎమ్మిగనూరు, కర్నూలు ప్రాంతాల్లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. చివరకు గత నెల 18న కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్పించగా మూల కారణం తెలుసుకొని ఆపరేషన్ చేయగా విజయవంతమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను నెఫ్రాలజిస్టు డాక్టర్ కె.అనంతరావు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. 'బాలున్ని పరీక్షించగా మూత్రంలో ప్రొటీన్, రక్తం పోతున్నట్లు తెలిసింది. ఈ కారణంగా రక్తంలో ఆల్బుమిన్ స్థాయి తగ్గిపోయి కాళ్ల వాపులు వచ్చాయి. మూత్రంలోనే రక్తం పోవడంతో పాటు అధిక రక్తపోటు ఉండటంతో మూత్రపిండాల పనితీరు దెబ్బతింటున్నట్లు గుర్తించాం. ఈ బాలునికి నెఫ్రోటిక్, నెఫ్రిటిక్ సిండ్రోమ్‌లు రెండూ ఉన్నాయి. దీంతో మూలకారణం తెలుసుకోవడానికి కిడ్నీ బయాప్సీ తీశాం. అదేవిధంగా ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ అనే ప్రత్యేక పరీక్ష కూడా చేశాం. అతనికి డెన్స్ డిపాజిట్ డిసీజ్ అనే అత్యంత అరుదైన సమస్య ఉందని తెలిసింది. ఆ తర్వాత జన్యు పరీక్షలు చేయగా బాలునికి జన్యుపరమైన లోపం ఉన్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో గత జనవరి 20న బాలునికి ముందుగా ఇమ్యునోసప్రెసెంట్లతో చికిత్స మొదలు పెట్టాం. అందుకు బాలుడు చాలా త్వరగా స్పందించాడు. వారం రోజుల చికిత్స అనంతరం కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశాం. ఆ తర్వాత తిరిగి రివ్యూకు రాగా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తేలింది. దేశంలో ఇలాంటి కేసులు ఇప్పటికి 9 మాత్రమే నమోదయ్యాయి. డెన్స్ డిపాజిట్ అనేది అత్యంత అరుదైన వ్యాధి. ప్రతి లక్ష మంది పిల్లల్లో ఒకరికి మాత్రమే వస్తుంది. ఈ వ్యాధి ఆంధ్రప్రదేశ్‌లో రావడం ఇదే మొదటిసారి.